ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
20-09-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 02 | సంచిక : 19 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB
జయభేరి




- తెలంగాణ రాజకీయాల్లో ఏం జరుగుతోంది?
- అధికార పార్టీని బీఆర్ఎస్ ఎదుర్కోలేక పోతుందా?
- బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతుందా?
- కేడర్‌తోపాటు నేతలూ డీలా పడుతున్నారా?
- బోలెడు సమస్యలతో సతమతమవుతున్న పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతుందా?
- ప్రజా సమస్యలను పక్కన పెట్టేసిందా?
- అవుననే సంకేతాలు కొన్ని వర్గాల నుంచి బలంగా వినిపిస్తోంది

2 లో

# ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ

గడిచిన పదేళ్లు బీఆర్ఎస్‌కు స్వర్ణయుగం. కొత్తగా రాష్ట్రం ఏర్పడడం, ఆ తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. పదేళ్ల తర్వాత తొలిసారి ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. అపోజిషన్ అంటే.. అధికార పార్టీని నిలదీయడానికి సరైన అవకాశం ఉంటుంది. కానీ, ఆ పాత్రకు కారు పార్టీ దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ ఎత్తులను పసిగట్ట లేకపోతోంది. ప్రతీరోజూ ఆ పార్టీ నేతలు మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నా.. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేకపోతోంది. ఎమ్మెల్యేలు మాత్రమే కాదు, చివరకు ఆ పార్టీలోని కీలక నేతలు సైతం ఇదే విధంగా వ్యవహరిస్తున్నట్లు కొన్నివర్గాల ప్రజలు బలంగా నమ్ముతున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతీ కార్యక్రమం సరిగా జరుగుతుందా, లేదా అన్నదానిపై ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. కొద్ది రోజులుగా కారు పార్టీలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు ఉదాహరణ. కారులో శాశ్వతంగా షెడ్‌కి వెళ్లిందని, ఇక రాదని ఒకానొక సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



# చంద్రయాన్ 4లో ఏం చేస్తారంటే...

**జయభేరి, బెంగళూరు, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:**

చంద్రయాన్ 4 మిషన్ ద్వారా చంద్రుడి సౌత్ పోల్ మీద నుంచి శాంపిల్స్ సేకరించి భారత్ కు తీసుకురావడం, చందమామ నుంచి చంద్రయాన్ 3 నుంచి అవసరమైన టెక్నాలజీని సైతం తిరిగి తేవాలని కేంద్ర భావిస్తోంది. చంద్రుడి మీదకి వెళ్లడంతో పాటు అక్కడి నుంచి భూమికి తిరిగొచ్చేలా టెక్నాలజీని చంద్రయాన్ 4లో అభివృద్ధి చేయాలని కేంద్రం భావి స్తోంది. ఈ చంద్రయాన్4 ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ కావడంతో పాటు అక్కడి నుంచి శాంపిల్స్ సేకరించి, రక్షితంగా తిరిగి భూమికి తిరిగి రావడం టార్గెట్. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేసేందుకు

...మిగతాది 2 లో



# రేవంత్ పై చర్యలేవీ.. ఢిల్లీకో రూలా...

» ఖర్గేకు హరీష్ రావు లెటర్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

సీఎం రేవంత్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి హరీష్‌రావు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు. మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం అసభ్యకరమైన భాష వాడుతున్నారని, నేరపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. వీటిని అరికట్టడంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిని లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ తనే ప్రవచించిన ప్రమాణాలను

...మిగతాది 2 లో



# పోలీసుల అదుపులో జానీ మాస్టర్

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

పరారీలో ఉన్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ ఎస్‌వోటీ పోలీసులు ఆయన్ను బెంగుళూరు ఎయిర్ పోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకుని హైదరాబాద్ తరలిస్తున్నారు. నేరుగా హైదరాబాద్‌లోని ఉప్పర్‌పల్లి కోర్టులో ఆయన్ను హాజరుపరిచే అవకాశం ఉంది. కాగా, తనను జానీ మాస్టర్ పలుమార్లు లైంగికంగా వేధించాడని ఆయన దగ్గర పని చేసే మహిళా అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ (21) పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోదు చేశారు.

...మిగతాది 2 లో



# న్యాయం చేయండి

» హోమ్ మంత్రికి జెత్వాని వినతి

**జయభేరి, విజయవాడ, సెప్టెంబర్ 19:**

తనపై అక్రమ కేసులు, వేధింపులపై విచారణ జరిపి.. కేసును విత్ డ్రా చేసుకోవాలని ముంబై నటి కాదంబరీ జత్వానీ కుటుంబం హోంమంత్రి అనితకు విజ్ఞప్తి చేశారు. నటి జత్వానీ, ఆమె తల్లి దండ్రులు సచివాలయంలో గురువారం హోంమంత్రిని కలిసి అరగంట పాటు భేటీ అయ్యారు. కేసు విచారణను వేగవంతం చేయాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ అయిన తన తల్లిదండ్రుల పట్ల విజయవాడ పోలీసులు వ్యవహరించిన తీరును హోంమంత్రికి వివరించారు. తనపై వేధింపులకు

...మిగతాది 2 లో



# స్టీల్ బ్రిడ్జ్ పై ఆకతాయిల హల్ చల్

**జయభేరి, హైదరాబాద్:**

ఆర్టీసీ క్రాస్ రోడ్ నాయిని నర్సింహారెడ్డి స్టీల్ బ్రిడ్జ్ పై బైకులతో ఆకతాయిలు విన్యాసాలు హద్దు దాటుతున్నాయి. స్టీల్ బ్రిడ్జ్ పై పోలీసుల నిఘా వైఫల్యంతో ఆకతాయిలు రోజు రోజుకి రెచ్చిపోతున్ఆరు. సరైన నెంబర్ ప్లేట్ లేని వాహనాలతో స్టంట్ లు నిర్వహిస్తున్నా, చిక్కడపల్లి పోలీసులకు పట్టింపు లేకుండా పోయింది.

# హర్యానా ఎన్నికల్లో బీజేపీ ఎదురీత

**జయభేరి, ఛండీఘడ్, సెప్టెంబర్ 19:**

హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 18 రోజులే గడువు ఉంది. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో బరిలో నిలిచేది ఎవరో తేలిపోయింది. దీంతో అన్ని పార్టీలు గెలుపు కోసం ఈ 18 రోజులు సర్వశక్తులు ఒడ్డనున్నాయి. అధికార బీజేపీ మరోమారు గెలవాలని భావిస్తోంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల జోష్‌తో కాంగ్రెస్ గెలుపు తమదే అంటోంది. ఇక ప్రాంతీయ పార్టీలు కూడా గెలుపుపై ధీమాతో ఉన్నాయి. ఈసారి ఆప్ కూడా అధికారంలోకి వస్తామంటోంది. ఈ క్రమంలో బీజేపీకి హ్యాట్రిక్ విజయం అంత ఈజీ కాందంటున్నారు విశ్లేషకులు.. ఈ ఎన్నికల్లో జననాయక్ జనతా పార్టీ, ఆజాద్ సమాజ్ పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. ఇండియన్ నేషనల్ లోక్‌దల్, బహుజన్ సమాజ్‌పార్టీ, హర్యానా లోఖిత్ పార్టీ కూటమిగా పోటీ చేస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ మాత్రం ఒంటరిగా బరిలో దిగాయి.హర్యానా రాష్ట్రం 1966లో ఏర్పడింది. నాటి నుంచి రాష్ట్రంలో మూడు కుటుంబాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. దేవీలాల్, భజన్‌లాల్, బన్సీలాల్ కుటుంబాల చుట్టూ రాజకీయాలు తిరుగుతుంటాయి. ఈ ముగ్గురూ రాష్ట్రానికి



# గ్యారంటీలతో కాంగ్రెస్.. నజరానాతో బీజేపీ...

**జయభేరి, ఛండీఘడ్, సెప్టెంబర్ 19 :**

హర్యానా దంగల్ హీటెక్కిస్తోంది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో బీజేపీతోపాటు కాంగ్రెస్, ఆప్ ప్రచారంలో దూసుకెళ్తున్నాయి.. అంతేకాకుండా మాటల తూటాలు పేలుస్తూ హీటెక్కిస్తున్నాయి. హర్యానాలోని మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ తరుణంలో ఎలాగైనా మళ్లీ అధికారాన్ని దక్కించుకోవాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ తో

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## ప్రేక్షక పాత్రలో గులాబీ పార్టీ

బహుశా అదే కంటిన్యూ అవుతున్నట్లు కనిపిస్తోంది. అధికార పార్టీ లేవనెత్తిన ప్రతీ అంశాన్ని బురద జల్లడం చేసే ప్రయత్నంలో నిగమ్నమైంది. ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన కనిపించలేదు. మా పథకాలను తొలగించారంటూ చీటికి మాటికీ చెప్పుకునే ప్రయత్నం చేస్తోంది.మొన్నటికి మొన్న రైతుల రుణమాఫీ గురించి విపక్ష నేతల ఆరోపణలు కేవలం మీడియాకే పరిమితమయ్యాయి. ఆ తర్వాత ఆ విషయాన్ని సైడున పెట్టేసింది కారు పార్టీ. ఈలోగా గులాబీ పార్టీలో అంతర్గత కలహాలు మొదలయ్యాయి. దాని దెబ్బకు కారు రెండు ముక్కలైంది. ఆ వ్యవహారాన్ని డైవర్ట్ చేసేందుకు హైదరాబాద్‌లో శాంతి భద్రతల వ్యవహారాన్ని ప్రస్తావించి ప్రజల్లో ఆ పార్టీ మరింత చులనైపోయింది. సెక్రటేరియేట్‌లో సీఎం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఆ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటలయుద్ధం సాగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోరు ఎత్తారు. తాము అధికారంలోకి వస్తే రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తామంటూ కేడర్‌ను ఉత్తేజపరిచే మాటలు తప్పితే, సరిగా ప్రతిపక్ష పాత్ర పోషించలేదన్నది కొందరి వాదన.రాజు బలహీనపడితే..సామంత రాజులు రెచ్చిపోతారు.ప్రస్తుతం బీఆర్ఎస్‌లో అదే జరుగుతోందన్న వాదన బలంగా వినిపిస్తోంది.ఆ పార్టీకున్న 38 మంది ఎమ్మెల్యేలు.. ఇప్పటికే కొందరు మిగతా పార్టీ నేతలతో టచ్‌లో ఉన్నారు. పైగా నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీనికి తోడు అరికెపూడి గాంధీకౌశిక్‌రెడ్డి వ్యవహారం ఆ పార్టీలో ముసలం రేపింది. గట్టిగా మాట్లాడే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు సైతం నోరు మెదపలేదని పరిస్థితి నెలకొంది. గట్టిగా మాట్లాడితే తమ కుర్చీ కిందకు నీళ్లు వస్తాయని భావిస్తున్నారు.కొద్ది రోజులుగా ఏ ఒక్కరూ ఎమ్మెల్యేలు బయటకు వచ్చి ప్రజా సమస్యల గురించి మాట్లాడిన సందర్భం లేదు. ఆ పార్టీ వ్యవహారాలకు నేతలు దూరంగా ఉన్నట్లు కనిపిస్తోంది. బీఆర్ఎస్.. పేరుకే జాతీయ పార్టీ.. కనీసం ప్రాంతీయ పార్టీ మాదిరిగా వ్యవహరించలేదన్నది కొందరు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నమాట. రాబోయే రోజుల్లో ఆ పార్టీలో ఇంకెన్ని పరిణామాలు చోటు చేసుకుంటాయో చూడాలి.

## రేవంత్ పై చర్యలేవీ.. ఢిల్లీకో రూలా...

పాటించకపోవడం ద్వంద్వ ప్రమాణాలను సూచిస్తున్నాయని.. కేసీఆర్‌పై రేవంత్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. 'రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రవాది అని వ్యాఖ్యలు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. రాజకీయాల్లో దిగజారుడు విమర్శలను తీవ్రంగా ఖండించింది. రాజ్యాంగ విలువలను దిగజారుస్తున్నారని మొసలి కన్నీరు కార్చింది. అలాంటి దూషణలే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తే హై కమాండ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇది కాంగ్రెస్ పార్టీ డబల్ స్టాండర్డ్స్ కాదా?.' అని లేఖలో ప్రశ్నించారు.ఢిల్లీలో ఒక రూల్.. గల్లీలో ఒక రూల్ పాటించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. 'సీఎం రేవంత్ వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలకు విరుద్ధం. కాంగ్రెస్ హై కమాండ్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. సీఎం ప్రవర్తన మహాభారతంలో దుర్యోధనుడి క్రూరత్వంలా ఉంది. కాంగ్రెస్ పార్టీ తన నైతిక ప్రమాణాలు పాటించకుండా ఇతరులకు నీతులు చెప్పడం శోచనీయం. కేసీఆర్, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఆ పదవి స్థాయిని దిగజార్చడం కాదా?. 'కేసీఆర్‌ను రాళ్లతో కొట్టి చంపాలి' అనే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సమర్థిస్తుందా?. హింసాత్మక వ్యాఖ్యలు, జర్నలిస్టులపై దాడులు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు. పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై నిరాధార కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడడం దుర్మార్గం. తెలంగాణలో సీఎం రేవంత్ నాయకత్వంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని చెప్పేందుకు ఇదే నిదర్శనం. పార్టీ ద్వంద్వ వైఖరి మహాభారతంలో ధృతరాష్ట్రుడు, దుర్యోధనుడి దుర్మార్గాలను ఉపేక్షించడం లాంటిదే. రేవంత్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తున్న సీఎంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.' అని హరీష్ లేఖలో పేర్కొన్నారు.

## గ్యారంటీలతో కాంగ్రెస్.. బీజేపీ...

ముందుకు సాగుతోంది.. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ మేనిఫెస్టో విడుదల చేసింది. లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని భారతీయ జనతా పార్టీ హామీ ఇచ్చింది. లాడ్లీ లక్ష్మీ పథకం నుంచి.. అగ్నివీర్ ఉద్యోగాల వరకు ఎన్నో హామీలనిచ్చింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప పత్ర పేరిట.. భారతీయ జనతా పార్టీ (బిజెపి) అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం రోహ్‌తక్‌లో పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. రాష్ట్రంలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. పార్టీ మేనిఫెస్టోను ఖచ్చితంగా అమలు చేస్తామని.. ఎన్నికల సమయంలో బీజేపీ ఇచ్చిన హామీలన్నింటిని తప్పకుండా నెరవేరుస్తుందని నడ్డా హామీనిచ్చారు.

**బీజేపీ మెనిఫెస్టోలో కీల అంశాలు..**

లాడ్లీ లక్ష్మీ యోజన పథకం కింద మహిళలకు నెలకు రూ.2,100 ఇస్తామని బీజేపీ హామీనిచ్చింది.

ఖార్‌ఖోడాలో పారిశ్రామిక మోడల్ టౌన్‌షిప్ తరహాలో 10 పారిశ్రామిక నగరాల ఏర్పాటు

హర్ ఘర్ గృహిణి యోజన కింద రూ. 500కే గ్యాస్ సిలిండర్

హర్యానాకు చెందిన ప్రతీ అగ్నివీర్‌కు కచ్చితంగా ప్రభుత్వ ఉద్యోగం.

ఎస్సీఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన హర్యానా విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఏదైనా ప్రభుత్వ మెడికల్ లేదా ఇంజినీరింగ్ కాలేజీలో చదవడానికి స్కాలర్‌షిప్‌లు ఇస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.

24 పంటలకు కనీస మద్దతు ధర కల్పన

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 5 లక్షల వరకు ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ పేర్కొంది. ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పింది.

**గ్యారెంటీలతో కాంగ్రెస్..**

కాగా.. కాంగ్రెస్ పార్టీ సైతం గ్యారెంటీలతో ప్రచారం ముమ్మరం చేసింది. కర్ణాటకలో ఐదు గ్యారంటీలు.. తెలంగాణలో ఆరు గ్యారంటీలు ప్రకటించి అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ... అదే తరహాలో హర్యానా ప్రజలకు ఏడు గ్యారంటీలను ఇచ్చింది. ఆప్ కూడా పలు హామీలతో ప్రచారంలో దూసుకెళ్తోంది..

## పోలీసుల అదుపులో జానీ మాస్టర్

బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి నార్సింగ్ పీఎస్‌కు బదిలీ చేశారు. జానీపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి పరారీలో ఉన్న అతన్ని తాజాగా అరెస్ట్ చేశారు.మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ అమ్మాయి 2017లో ఓ డాన్స్ షోలో పాల్గొనగా.. ఆ షోకి జడ్జిగా జానీ మాస్టర్ ఉన్నారు. ఆమె ప్రతిభ చూసి ఆమెకు సినిమాల్లో తన వద్ద డ్యాన్స్ అసిస్టెంట్‌గా అవకాశం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అలా 2019 నుంచి ఆ యువతి జానీ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తోంది. తాను మైనర్‌గా ఉన్న సమయంలోనే హోటల్‌లో తనపై జానీ అత్యాచారం చేశారని యువతి ఆరోపించారు. ఈ క్రమంలో పోలీసులు పోక్సో యాక్ట్‌ను సైతం జత చేశారు. '2019 నుంచి జానీ మాస్టర్ బృందంలో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా చేరాను. ముంబయిలో ఓ సినిమా షూటింగ్ నిమిత్తం నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో జానీ మాస్టర్ నాపై అత్యాచారానికి పాల్పడ్డాడు. షూటింగ్ సమయంలోనూ క్యారవాన్‌లో అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఆ వేధింపులు భరించలేకే బయటకు వచ్చేశాను. అయినా ఇతర ప్రాజెక్టులు రాకుండా నన్ను ఇబ్బంది పెట్టాడు.' అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, ప్రస్తుతం టాలీవుడ్‌లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఘటనపై స్పందించిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విచారణ జరుపుతోంది. అటు, జానీపై ఈ స్థాయి ఆరోపణలు రావడంతో కొరియోగ్రాఫర్ అధ్యక్ష పదవి నుంచి తొలగించారు. జనసేన స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న జానీ మాస్టర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆ పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల నటి అనసూయ ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిలు, మహిళలు తమకు ఏదైనా ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే వెంటనే బయటకు చెప్పాలని.. మహిళలకు సానుభూతి అవసరం లేదని అన్నారు. 'పుష్ప' సెట్స్‌లో రెండు, మూడుసార్లు ఆ అమ్మాయిని చూశానని.. తన ఇబ్బందులు బయటకు తెలియకుండా దాచిపెట్టిందని చెప్పారు. మంచి టాలెంట్ ఉన్న అమ్మాయి అని ఇలాంటి పరిస్థితులు ఆ అమ్మాయి టాలెంట్‌ను ఏమాత్రం తగ్గించలేవని అన్నారు.

# రీకౌంటింగ్ ఫీజు కట్టు ప్రభుత్వ ఖజానా నింపు..!?

- ఓయూ అంటే... కాసులు దండుకో..
- కాసులకు కక్కుర్తి పడే విద్య వ్యవస్థ..!
- రీకౌంటింగా!? మజాకా!?
- రీకౌంటింగ్ బుట్ట దాఖలు చేసిన ఓయూ వ్యవస్థ విద్య విధానం...
- ఫెయిల్ అయిన అభ్యర్థులను మళ్లీ
- రీ కౌంటింగ్ లోను లోపాన్ని చూపిన ఓయూ విద్య వ్యవస్థ!?
- రీకౌంటింగ్ ఎందుకోసం పెడతాం..!
- నమ్మకం ఉంటేనే కదా!
- ఆ నమ్మకాన్ని వమ్ము చేశారు అంటున్న యువత...
- బాగుపడేది ఎన్నడు..!?
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ విద్యార్థులకు జరుగుతున్న అన్యాయం!?
- రాజకీయ నాయకుల మెప్పు కోసమే కానీ ప్రత్యేక రాష్టం విద్యార్థుల కోసం కాదు!?
- రీకౌంటింగ్ పద్ధతిగా జరగలేదనే మనోవేదనకు గురవుతున్న విద్యార్థి సంఘాల నేతల తీరుపై సీనియర్ జర్నలిస్ట్ కదారి శ్రీనివాస్ ప్రత్యేక కథనం....



**జయభేరి, హైదరాబాద్ :**

ఓయూ విద్య వ్యాపార వస్తువుగా మారిపోయిన తరుణంలో డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న యువత పూర్తిగా విద్యావ్యవస్థపై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో జరిగిన డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షల్లో పరీక్షలు రాసిన విద్యార్థులు రిజల్ట్ వచ్చిన నాటికి బ్యాక్ లాగ్ లో



ఉన్న రిజల్ట్ ను చూసుకోవడానికి తిరిగి రీకౌంటింగ్ చేసుకోవడానికి ఒక సబ్జెక్టుకు 500 రూపాయల చొప్పున చెల్లించారు. ఇక ఎన్ని సబ్జెక్టులు పోతే అన్ని 500 ఎంచక్కా కాసులు దండుకున్న ఓయూ విద్య వ్యవస్థ విధానం పూర్తిగా చెత్తబుట్టగా మారిపోయి సమాధానం లేని వ్యవస్థగా మారిపోయింది. ఇది రీకౌంటింగ్ కోసం పెట్టుకున్న విద్యార్థుల మనోవేదన... రాజకీయ నాయకుల ఉచిత పథకాల ఆర్థిక భారాన్ని పూర్తిగా విద్య వ్యవస్థపై విద్యార్థులపై మోపడాన్ని ఇదొక పెద్ద ఉదాహరణగా తీసుకోవచ్చు.. వాస్తవానికి విద్యా వ్యవస్థ బాగుపడితేనే రేపటి తరం రేపటి సమాజం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. కానీ ఓయూ విద్య వ్యవస్థ విధానంలో వీసీలు మారుతున్నప్పటికీ పూర్తిగా వాటికి సంబంధించిన అనుబంధ విద్యాసంస్థల్లో పరీక్షలు జరిగిన పిదప పరీక్షలు దిద్దిన లెక్చరర్లకు చదువు వస్తుందో రాదు అసలు వాళ్లు ఎలా ఉద్యోగాన్ని పొందారు అని నిలదీస్తున్నారు రీకౌంటింగ్ లో కనీసం న్యాయం జరగని విద్యార్థులు... అసలు విద్య చదవడానికి కూడా ఆసక్తి చూపటం లేదు నేటితరం యువత.. ఒకవైపు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్న ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్నామని సంకలు గుద్దుకుంటున్న విద్య వ్యవస్థ సిగ్గుపడాలి... పూర్తిగా పాస్ మార్కులు వస్తాయన్న నమ్మకంతో డిగ్రీ ఫైనల్ ఇయర్ ఎగ్జామ్ రాసిన విద్యార్థులు ఫెయిల్ అయిన బాధపడకుండా డబ్బులు కట్టి తల్లిదండ్రుల కష్టార్జితాన్ని పూర్తిగా రీకౌంటింగ్ కోసం పెట్టిన ఫలితం శూన్యం కావడంతో విద్యార్థులు మనోవేదనకు గురవుతూ విద్యావ్యవస్థ విధానాన్ని బాహాటంగానే సిగ్గు లేకుండా కడిగి పరేస్తున్నారు.. దీనికి సమాధానం ఎవరు చెప్పాలి!? విద్య వ్యవస్థ విధానంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో గత పది ఏళ్లలో పూర్తిగా వ్యవస్థీకృత విధ్వంసం జరిగిన తిరిగి మార్పు కోసం కాంగ్రెస్ కావాలి అని చెప్పిన ఏమాత్రం విద్య వ్యవస్థను గాడిలో పడేసినట్టుగా కనిపించడం లేదు.. ఇంత మాత్రం దానికి పరీక్షలు ఎందుకు!? అని నిలదీస్తున్నారు! నేటి విద్యార్థి యువత విభాగం..! పేరుకే పరీక్షలు పేరుకే ఓయూ యూనివర్సిటీ అనుబంధ విద్యా వ్యవస్థలు అన్నట్టుగా కేవలం విద్యా వ్యవస్థను పూర్తిగా వ్యాపార దృష్టిగా చూస్తున్న విద్యావ్యవస్థల యజమానులు అలాగే రాజకీయ నాయకులు



**కదారి శ్రీనివాస్**
**కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత గాయకులు, సామాజిక ఉద్యమకారులు**

ప్రభుత్వాలు తలవంచుకొని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి... ఇది ఇలాగే జరిగితే తెలంగాణ రాష్ట్రంలో మరొక నక్సలిజం పుట్టే అవకాశం లేకపోలేదు. వ్యవస్థీకృత ఉద్దేశం జరిగిన నాడు ప్రజల్లో తిరుగుబాటు ఆకాశాన్నంటే ఆక్రోషపు జ్వాలలు ఈ సమాజాన్ని కాల్చివేయక తప్పదు.. రీకౌంటింగ్ పెట్టిన కనీసం న్యాయపరమైనటువంటి సమాధానాలు రాకపోవడంతో దీనికి సమాధానం ఎవరు చెప్పాలని విద్యార్థులు ఆందోళనకు దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి... దీనికి ప్రభుత్వం సమాధానం చెబుతుందా లేకపోతే ఓయూ వీసీ సమాధానం చెబుతాడా!? అని విద్యార్థులు నిలదీస్తున్నారు..!?

## న్యాయం చేయండి

పాల్పడిన వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పోలీసులు తన విషయంలో ఏ విధంగా వ్యవహరించారో హోం మంత్రి అనితకి వివరించినట్లు నటి కాదంబరీ జత్వానీ తెలిపారు. 'పోలీసులు నా విషయంలో, నా ఫ్యామిలీ విషయంలో దారుణంగా వ్యవహరించారు. ప్రస్తుతం ప్రభుత్వం వ్యవహరించిన తీరు అద్భుతంగా ఉంది. నాకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఇంకా విచారణ కొనసాగుతోంది. నాపై తప్పుడు కేసులు పెట్టిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను పూర్తి స్థాయి విచారణ తర్వాత సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఇంకెవరికీ జరగకూడదు. కేసును మరింత త్వరగా విచారణ చేయాలని కోరాను. నాకు జరిగిన నష్టానికి ఏపీ ప్రభుత్వం నుంచి నష్టపరిహారం కోరుతున్నా.' అని జత్వానీ పేర్కొన్నారు.నటి జత్వానీని కొందరు వ్యక్తిత్వ హననం చేస్తున్నారని ఆమె తరఫు లాయర్ నర్రా శ్రీనివాసరావు అన్నారు. 'ఈ కేసు రూట్ కాజ్ ఏంటో అందరికీ తెలుసు. ముంబైలో ఉన్న కేసును క్లోజ్ చేయించడం కోసమే జత్వానీపై ఏపీలో కేసు పెట్టారు. ఇక్కడ ఉన్న కేసు క్లోజ్ అయితే.. ముంబై కేసు గురించి ఆ రాష్ట్రంలో పోరాడతాం. ఐపీఎస్‌లు ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారని ఎవ్వరూ అనుకోలేదు. జత్వానీ మీద కేసును విత్ డ్రా చేసుకుంటే ఆమె మీద పడిన మచ్చ పోతుంది. చట్టం అందర్నీ సమానంగానే చూడాలి. కుట్రకు మూలం ఎవరు..? తెర వెనుక పెద్దలు ఎవరనేది విచారణలో తేలుతుంది. జత్వానీ ఫోన్‌ను ఓపెన్ చేసే ప్రయత్నం చేశారు. ఫోన్ ఎక్కడ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారో మెసేజ్ కూడా వచ్చింది. జత్వానీని అరెస్ట్ చేసిన తర్వాత ఎవరికైనా చెప్పారా..? కాపీలు ఇచ్చారా..?.' అని ఆయన పలు ప్రశ్నలు సంధించారు.కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై తప్పుడు కేసులు పెట్టారని ముంబై నటి జత్వానీ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం.. ఇటీవలే ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ PSR ఆంజనేయులు విజయవాడ మాజీ సీపీ కాంతి రాణా టాటా , ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీలను సస్పెండ్ చేసింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణను డీజీపీ సస్పెండ్ చేశారు. అటు, పరారీలో ఉన్న వైసీపీ నేత విద్యాసాగర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నటి ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసిన కేసులో ఆయన్ను ఏ1గా చేర్చారు. విద్యాసాగర్ దొరికితే కుట్ర కోణం వెలుగులోకి వచ్చే ఛాన్స్ ఉందని పోలీసులు భావిస్తున్నారు.

## చంద్రయాన్ 4లో...

కేబినెట్ లో చర్చ జరగింది. దాంతో పాటు చంద్రయాన్ 4 మిషన్ ద్వారా 2040 నాటికి చంద్రునిపై ల్యాండింగ్ అయి, అక్కడినుంచి భూమి మీదకి సురక్షితంగా ల్యాండింగ్ కావాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. చంద్రయాన్3 ల్యాండర్ చంద్రుని ఉపరితలంపై దక్షిణ ధృవంపై సురక్షింగా ల్యాండింగ్ అయింది. కొన్ని రోజులపాటు మనకు సిగ్నల్స్ పంపినట్లు ఇస్రో సైంటిస్టులు తెలిపారు. కానీ కొన్ని రోజులకు అక్కడ సూర్యుడు లేకపోవడంతో ల్యాండర్ పనిచేయడం ఆగిపోవడంతో మిషన్ అక్కడితో ఆగిపోయింది. తాజాగా చంద్రయాన్ 4 ద్వారా గత మిషన్ లో చేసిన ప్రయోగాలకు కొనసాగింపుగా.. చంద్రుడి మీద ల్యాండ్ అయి అక్కడి నుంచి ప్రయోగాలకు అవసరమైన శాంపిల్స్ తిరిగి తీసుకువచ్చి సత్తా చాటాలని కేంద్ర మంత్రివర్గం భావిస్తోంది. అంతరిక్ష వాహక నౌకనుఅభివృద్ధి సహా ప్రయోగం బాధ్యతలను ఇస్రో తీసుకుంది. ప్రస్తుతం ఇస్రోలోని పద్ధతుల ద్వారా ప్రాజెక్ట్ సమర్థవంతంగా నిర్వహించాలని, పనులను సైతం ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తారు. ఆమోదం పొందిన 36 నెలల్లో మిషన్‌ను పూర్తి చేసే దిశగా అడుగులు పడతాయని కేబినెట్ స్పష్టం చేసింది. స్వదేశీ టెక్నాలజీతో చంద్రయాన్ 4 మిషన్ ను రూపొందించి సక్సెస్ చేయాలని కేంద్రం భావిస్తోంది. తద్వారా ఎన్నో రంగాల వారికి దీని వల్ల ఉపాధి దొరకడంతో పాటు భారత ఆర్థిక వ్యవస్థకు సైతం దోహదపడుతుందని ప్లాన్ చేశారు.

**చంద్రయాన్ 4 ఖర్చు..**

చంద్రయాన్4 మిషన్ కోసం మొత్తం నిధుల రూ. 2104.06 కోట్ల మేర అవసరం. కాగా, చంద్రయాన్ 4 మిషన్ లాంచింగ్ వెహికల్, ఎల్వీఎం 3 రెండు ప్రయోగ వాహకనౌకల మిషన్లు, స్పెస్ నెట్‌వర్క్ సహకారం, ప్రయోగానికి ముందు చేసే పరీక్షలకు ఖర్చు అవుతుంది. వీటితోపాటు చంద్రుని ఉపరితలంపై చంద్రయాన్ 4 ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ అయి, అక్కడ మనకు కావాల్సిన శాంపిల్స్ సేకరించి భూమికి సురక్షితంగా తిరిగి రావడం మిషన్ ఉద్దేశం. ఈ మిషన్ ద్వారా చంద్రుడి మీదకు మనుషులను పంపి అధ్యయనం కోసం శాంపిల్స్ సేకరించే అవకాశం ఉంది.

## హర్యానా ఎన్నికల్లో...

ముఖ్యమంత్రులుగా పనిచేశారు.దేవీలాల్ 1989నుంచి 1991వరకు ఉప ప్రధానిగా కూడా సేవలందించారు. ప్రస్తుతం ఈ ముగ్గురు నేతల వారసులు హర్యానాలో రాజకీయాలు చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికల బరిలో ఉన్నారు. దేవీలాల్ మనుమడు ఆదదిత్య దేవీలాల్ ఇండియన్ నేషలన్ లోక్‌దల్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. మరో మనుమడు దిగ్విజయ్‌సింగ్ చౌతాలా జననాయక్ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు. దేవీలాల్ కొడుకు రంజిత్ సింగ్ ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నారు.ఇక భజన్‌లాల్ మనుమడు భవ్య భిష్ణోయ్ బీజేపీ తరఫున పోటీ చేస్తున్నారు. బన్సీలాల్ వారసులు అనిరుద్ చౌదరి కాంగ్రెస్ టికెట్‌పై పోటీలో ఉన్నారు.ఇదిలా ఉంటే.. హర్యానాలో 2014 నుంచి బీజేపీ అధికారంలో ఉంది. ఈసారి కూడా అధికారం నిలబెట్టుకుంటామని నేతలు చెబుతున్నారు. ఈమేరకు ప్రత్యేక ప్రణాళికతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. బీజేపీ అగ్రనాయకులు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోదీ సైతం సుడిగాలి పర్యటన చేస్తున్నారు. అయితే నాలుగు నెలల క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. పది స్థానాలు ఉన్న హర్యానాలో బీజేపీ ఐదు, కాంగ్రెస్ ఐదు గెలిచాయి. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉంటుందో అన్న ఆందోళన కమలనాథుల్లో ఉంది. మరోవైపు కాంగ్రెస్‌కు లోక్‌సభ ఎన్నికల ఫలితాలు జోష్ ఇచ్చాయి.హర్యాన ఎన్నికల్లో రైతులే అధికార పార్టీని నిర్ణయిస్తారు. అందుకే అన్ని పార్టీలు రైతు ఎజెండాతోనే ముందుకు వెళ్తున్నాయి. అయితే రైతు వ్యతిరేక చట్టాలు, అగ్నిపథ్, నిరుద్యోగ సమస్య ఈసారి ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తాయని విశ్లేషకులు పేర్కొంటున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ గెలుపుపై ప్రభావం చూపుతాయని భావిస్తున్నారు. అయితే బీజేపీ మాత్రం..గెలుపుపై ధీమాతో ఉంది. పదేళ్లు తాము చేసిన అభివృద్ధి గెలిపిస్తుందని అంచా వేస్తోంది. కాంగ్రెస్ మాత్రం దేశంలో అత్యధిక నిరుద్యోగం ఉన్న రాష్ట్రం హర్యానా అని ప్రచారం చేస్తోంది. రైతు ఉద్యమాలు తమకు కలిసి వస్తాయని భావిస్తోంది. మరి హర్యానా ఓటర్లు బీజేపీకి మళ్లీ పట్టం కడతారా.. హస్తం పార్టీని అక్కున చేర్చుకుంటారా అనేది అక్టోబర్ 8న తేలిపోతుంది.

### దసరా పండుగ నాటికి అర్హులైన రైతలందరీ

## ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు



**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 19:**

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దసరా పండుగ నాటికి రాష్ట్రంలోని అర్హులైన రైతలందరీ ఖాతాల్లో సర్కార్ డబ్బులు జమ చేయనుందని సమాచారం.శుక్రవారం(సెప్టెంబర్) రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటిలో రైతు భరోసాపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఈ పథకం విధివిధానాలపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయనుంది. ఎకరాకు రూ.7,500 చొప్పున రెండు విడతల్లో రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. బిఆర్ఎస్ హయాంలో ఎకరానికి రూ.5వేలు చొప్పున రెండు విడతల్లో రూ .10వేలు ఇచ్చింది.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- చిన్ననాటి నుండే ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే క్రీడల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కుషాయిగూడ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 68 వ SGF మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జోనల్ లెవల్ కబడ్డీ ఖోకో వాలీ బాల్ Under 14 and 17 సెలక్షన్స్ లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని చిన్నప్పటి నుండే ఆటలు ఆడటం అలవాటు చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్ స్కూల్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.






## అల్లా అనుగ్రహం అందరి మీద వుండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

సర్వమానవ సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా సాగిన మహ్మద్ ప్రవక్త బోధనల నుండి ప్రజలంతా స్ఫూర్తిని పొందాలని ఆకాంక్షిస్తూ.. మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రామంత పూర్ మాజిద్ లో జహాగీర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, సురం శంకర్ చంద్ పాషా, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తండ్రి ప్రముఖ స్వతంత్ర సమరయోధులు తెలంగాణ ఉద్యమకారులు సింగిరెడ్డి మాధవ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని చౌరస్తా వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్.. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, మేడిపల్లి**



## బిజెపి నాయకుల్లారా ఖబడ్దార్....

- నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకుంటే తగిన గుణపాఠం చెబుతాం
- గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్

**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 19 :**

దేశంలో నెలకొన్న దుస్థితిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీస్తుండడంతో బిజెపి జీర్ణించుకోలేకపోతోందని గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్ విమర్శించారు. గురువారం గజ్వేల్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ స్వాతంత్రంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి కేవలం అధికారకాంక్షతో ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటుందని తెలిపారు. అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ తో బిజెపికి ఎలాంటి సంబంధమే లేదని, కేవలం అధికారం కోసం ఆయన పేరును వాడుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దేశాన్ని అప్పుల పాలు చేసిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ సిబిఐ ఈడి వంటి వాటిని సొంత ప్రయోజనాలకు వినియోగించుకున్నట్లు స్పష్టం చేశారు. దేశంలో ప్రజలను విభజించి పాలిస్తున్న బిజెపి పూర్తిస్థాయిలో మెజార్టీ రానప్పటికీ ఆ పార్టీ మిత్రపక్షాలను భయపెడుతూ మద్దతు కూడగట్టుకుంటుందని తెలిపారు. రాహుల్ గాంధీ పట్ల అనుచితంగా మాట్లాడిన బిజెపి నేత తన్వీందర్ సింగ్, సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడంలో తప్పు లేదని అన్నారు. రాహుల్ గాంధీ హత్యకు కుట్ర పన్నుతున్న బిజెపి తగిన మూల్యం చెల్లించుకుంటుందని, అయితే గజ్వేల్ లో చోటామోటా నాయకులు గా చెప్పుకుంటున్న బిజెపి నేతలు తమ స్థాయి మరిచి మాట్లాడుతున్నారని మీ స్థాయి ఏంటో కాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తేట తెలం అవుతుంది అన్నారు. మరోసారి కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహించారని హెచ్చరిస్తున్నాం అన్నారు. రాహుల్ గాంధీ పట్ల చేసిన వ్యాఖ్యలను విరమించుకొని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారం కోసం కదం తొక్కిన ఆరోగ్య శ్రీ ఉద్యోగులు

- వేతనాలు పెంచాలని ఇందిరా పార్కు వద్ద ఉద్యోగుల నిరసన .
- నిరసనలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా ఆరోగ్య శ్రీ ఉద్యోగులు

**జయభేరి, సెప్టెంబర్ 19:**



తమకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ ఉద్యోగులు సమ్మెకు దిగారు. సమ్మెలో బాగంగా ఆరోగ్య శ్రీ ఉద్యోగులు ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసనలో మేడ్చల్ జిల్లాకు చెందిన ఆరోగ్య శ్రీ ఉద్యోగులు పాల్గొన్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 38 ఆస్పత్రుల్లో ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయి. దీంతో ఆయా ఆస్పత్రిలోని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆరోగ్య శ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు యూసుఫ్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ పథకంలో తాము 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్రలుగా విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆరోగ్య మిత్రలు పని చేస్తున్నారని. అయినా కూడా వారికి పనికి తగిన ప్రతిఫలం దక్కడం లేదని వాపోయారు. ఇప్పటి వరకు ఆరోగ్య శ్రీ పథకానికి ఎన్నో అవార్డులు, రివార్డులు వచ్చాయని, దీనికి కారణం కేవలం ఆరోగ్య మిత్రలే అని వారు వెల్లడించారు. ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి కనీస వేతనాలు అమలు వారు విజ్ఞప్తి చేశారు.

## తాసిల్దార్ పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 19 :**

గజ్వేల్ నియోజకవర్గంలోని మర్కుక్ మండల తహసీల్దారు ఆరిఫా తల్లి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది. గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ,డోర్నకల్ మండల పరిధిలోని వారి గ్రామంలో ఆమెను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మనోధైర్యం కల్పించారు.

# రాహుల్ గాంధి బేషరతుగా క్షమాపణ చెప్పాలే...

**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 19 :**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలో భాగంగా భారతదేశం గురించి అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు వెంకటరమణ, జస్వంత్ రెడ్డి ,మండల పట్టణ అధ్యక్షులు అశోక్ గౌడ్, మనోహర్ యాదవ్ లు మాట్లాడుతూ పరాయి దేశమైన అమెరికాలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ భారత్ డేంజర్ లో ఉంది భారత్ లో అశాంతి ఉంది మాట్లాడే స్వేచ్ఛలేదు అని దేశంలో ఏది సరిగా లేదు అని మాట్లాడడం హేయమైన చర్య అని భరతదేశంను కించపరస్తు మాట్లాడడం సిగ్గు మాలిన చర్య అని ప్రపంచంలోనే అగ్ర దేశంగా ఎదుగుతున్న భారతదేశాన్ని పరాయి దేశంలో కించపరుస్తూ మాట్లాడినందుకు తక్షణమే భారతదేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, సీనియర్ నాయకులు ఉప్పల మధుసుధన్, సిలివేరి జనార్ధన్ జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు శివకుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి శేఖర్, పట్టణ ప్రధానకార్యదర్శి మహేందర్, మండల పట్టణ ఉపాధ్యక్షులు బార్ అరవింద్, నర్సింలు, సందీప్ మండల కార్యదర్శిలు ఇప్ప స్వామి కూర స్వామి, భీం కూమార్, చాకలి రాజు, మండల యోవ మోర్చ మండల అధ్యక్షులు సాయికిరణ్, మండల లీగల్ సేల్ కన్వీనర్ కర్ణాల శ్రీనివాస్, నాయకులు శాతం స్వామి, బాసు, రాజు, షణ్ముఖ గౌడ్, శ్యాం, ప్రసాద్, లక్ష్మణ్, ప్రభు, స్వామి, మండల, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## మండల వ్యాప్తంగా డబుల్ ఉన్న ఓటర్లను తొలగించాలి

- భాజపా వర్గల్ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డీ.



**జయభేరి, గజ్వేల్, సెప్టెంబర్ 19 :**

గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్లు క్రమబద్ధీకరణ మీటింగ్ లో మండల భాజపా నాయకులు పాల్గొని మండల వ్యాప్త సమస్యల గురించి ఎంపిడిఓ కు మండల బీజేపి శాఖ తరుపున ఓటర్ల జాబితాను సవరించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంజాల వెంకటేష్ గౌడ్, నాయకులు దిండి నాగరాజు, బబ్బూరి రవీందర్, నరేందర్ రెడ్డి, శంకర్ గౌడ్, బద్రీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు




**జయభేరి, చందంపేట :**

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు రుణమాఫీ కానీ రైతులందరూ ప్రజా భవన్ ముట్టడికి వెళుచుండగా ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జరుపుల లోక్య నాయక్, మూడుదండ్ల ఎంపీటీసీ ఇస్లావత్ సునీత బాలవర్ధిరాజు, మండల నాయకులు, గోసుల శివ, జబ్బు శ్రీశైలం, చిన్న రామచంద్రం గౌడ్, రామావత్ రామకోటి తదితర నాయకుల ను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసినారు.

# మాకు దారి చూపండి మహాప్రభో

- భూ దళారుల ఆగడాలకు అమాయకులు బలి..
- లే ఔట్ రోడ్డు మాయం
- అధికారులు న్యాయం చేయాలంటున్న బాధితులు

**జయభేరి, మేడ్చల్ :**






భూ దళారుల ఆగడాలకు అమాయకులు బలైతున్నారు. మేడ్చల్ జిల్లా మైసమ్మగూడాలో మల్లారెడ్డి కళాశాలల పుణ్యమాని ఇక్కడ హాస్టల్ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. దింతో ఇక్కడ వ్యాపారం చేయాలని ఆలోచనతో కొందరు అప్పులు చేసి ప్లాట్లు కొనుగోలు చేసి బ్యాంక్ లోన్ల ద్వారా భవనాలు నిర్మాణాలు చేసుకుని విద్యార్థుల వసతి కోసం హాస్టళ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారు. దిన్ని అదునుగా భావించిన కొందరు భూ దళారులు మైసమ్మగూడా లోని సర్వే నెంబర్ 585 నుంచి 592 వరకు గల భూమిని గతంలో ప్లాట్లు గా మలిచి అమాయకులకు అమ్మకాలు జరిపారు. ఇంత వరకు బాగానే ఉంది కాని గతంలో లే ఔట్ లో చూపించిన రోడ్లు ప్రస్తుతం లేకపోవడంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు లబోదిబోమంటున్నారు. మైసమ్మగూడా గ్రామానికి చెందిన రాజల శ్రీరాములు అనే వ్యక్తి తన భూమిని లే ఔట్ గా చేసి అందులో ప్రతి ప్లాటుకు 20 ఫీట్ల రోడ్లు చూపించి తమకు అమ్మడాని సదరు లే ఔట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు మీడియాతో వాపోయారు. భూ యజమానులు చూపిన లే ఔట్ ప్రకారం ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి మ్యాప్ లో ఉన్న రోడ్లు వర్తించవు అంటూ రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించి రోడ్డును కబ్జా చేయడం ఏంటని కొనుగోలు దారులు ప్రశ్నిస్తున్నారు. రోడ్లు అనుకూలంగా ఉన్నాయని లక్షలు పోసి ప్లాట్లను కొనుగోలు చేస్తే ఇప్పుడు రోడ్డు లేదంటూ ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదులు చేశామని కానీ సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు. సరైన రోడ్లు లేకపోవడంతో హాస్టల్ లో వసతి కోసం ఉంటున్న విద్యార్థుల రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని దీని వల్ల లక్షలు రూపాయల అప్పులతో బ్యాంక్ లోన్ల ద్వారా మొదలుపెట్టిన వ్యాపారం ముందుకు సాగడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లే ఔట్ రోడ్ల ప్రకారం ప్లాట్లను అమ్మిన యజమానులు తమకు న్యాయం చేయకుంటే కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**జయభేరి, మేడ్చల్ :**

మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా గురువారం సాయంత్రం మేడ్చల్ ముస్లింలు మేడ్చల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పెద్ద మసీదు నుంచి ర్యాలీని ప్రారంభించి పట్టణంలోని ప్రధాన మార్కెట్ ,కింది బస్తి మీదుగా ర్యాలీ నిర్వహించి వికర్ సెక్షన్ కాలనీ వద్ద ముగించారు. ఈ ర్యాలీలో మేడ్చల్ పట్టణానికి చెందిన ముస్లిం పెద్దలు, సయ్యదినాయతలి, ఎండి రఫీక్, ఎండి ఆబేద్, ఎండి ఆరిఫ్, ఇమ్రాన్, ఎండి జమాల్ తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న ముస్లింల కోసం మేడ్చల్ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ కింది బస్తి ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు అందజేశారు.



## అదృశ్యమైన విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

- పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థుల తల్లిదండ్రులు

**జయభేరి, దేవరకొండ :**

మండల కేంద్రంలోని కొండ భీమనపల్లి ముస్లిం మైనారిటీ గురుకుల పాఠశాల లో ఈనెల 17వ తేదీ ఉదయం 8 గంటలకు ముగ్గురు విద్యార్థులు అదృశ్యమైన విషయం విధితమే. ఇట్టి విషయాన్ని జిల్లా పోలీసు యంత్రాంగం దేవరకొండ డి.ఎస్.పి ఆధ్వర్యంలో భద్రత టీం లను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం అర్ధరాత్రి ఇబ్రహీంపట్నం వద్ద ముగ్గురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గురువారం ఉదయం దేవరకొండ డి.ఎస్.పి గిరిబాబు తల్లిదండ్రులు మరియు ప్రిన్సిపల్ సమక్షంలో విద్యార్థులను వారికి అప్పగించారు. నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ చొరవతోనే విద్యార్థుల ను పట్టుకోగలిగామని డీఎస్పీ పేర్కొన్నారు.జిల్లా పోలీసు అధికారులు మరియు డి.ఎస్.పి దేవరకొండ సిఐ నరసింహులు, కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్య గౌడ్ ను అభినందించారు.అన్ని స్టేషన్లకు సమాచారం ఇచ్చి ప్రత్యేక సెర్చింగ్ టీఎంగా గాలింపు చర్యలు చేపట్టి తమ పిల్లలకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా తమను అప్పగించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు పోలీసులకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## తండ్రి ఒక వార్డులో ఉంటే కొడుకులు ఇంకో వార్డ్ లో..

- మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశానికి హాజరైన జనసేన పార్టీ నాయకులు బంజారా సినీ హీరో చందు నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ నియోజకవర్గంలో మండల ప్రజాపరిషత్ 2024 రెండవ సాధారణ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా పై సమావేశం ఏర్పాటు చేయుట గురించి కార్యక్రమంలో హాజరైన జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఎలక్షన్ లో ఓటర్లకు తప్పని తిప్పలు తండ్రి ఒక వార్డులో ఉంటే కొడుకులు ఇంకో వార్డ్ లో ఉండడం అలాంటి ఓటర్లు పడుతున్న తిప్పలను ఈ ప్రభుత్వం వెంటనే గుర్తించి ఒకే వార్డ్ లో ఉండే విధంగా చూడాలి అలాగే చనిపోయిన వారిని గుర్తించి ఓటు లిస్టులో డిలీట్ చెయ్యాలి ఒక ఓటరు ఒక్కటే దగ్గర ఓటు హక్కును వినియోగించే విధంగా చూడాల్సిందిగా ఒక వార్డులో తక్కువ మరొక వార్డులో ఎక్కువ ఉండే విధంగా కాకుండా ఒకటే విధంగా సమానంగా ఓటర్ల సంఖ్య ఉండేవిధంగా ప్రభుత్వ అధికారి ఎంపీడీవో కి ఎన్నికల సమయంలో ఓటర్లు పడుతున్న తిప్పలను క్లుప్తంగా వివరించిన జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయానికి హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

- అనారోగ్యంతో మృతి చెందిన సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం
- 77 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కో-ఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గ సభ్యులు సిఈఓ మరియు సిబ్బంది



**జయభేరి, దేవరకొండ :**

తమ వద్ద సెక్యూరిటీ గార్డ్ పనిచేస్తూ అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి కోఆపరేటివ్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు, సీఈఓ మరియు సిబ్బంది కలిసి 77 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే దేవరకొండ పట్టణంలో కోపరేటివ్ బ్యాంక్ ఏటిఎం వద్ద సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న గద్దం యాదయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, బ్యాంకు పాలకవర్గ సభ్యులు సిఈఓ సీతా శ్రీనివాస్ లు వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి 77 వేల రూపాయలు ఇచ్చి ఆర్థిక సహాయాన్ని అందించారు. సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సాయం అందించిన కోపరేటివ్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులకు, సిఈఓ మరియు సిబ్బందికి పట్టణ ప్రజలు, ఖాతాదారులు హర్షం వ్యక్తం చేశారు.

## నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**జయభేరి, మేడ్చల్:**

నాచారం పీఎస్ పరిధిలో నర్సింగ్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. వెస్ట్ బెంగాల్ కు చెందిన విద్యార్థిని సంజీమా సంవత్సరం కాలంగా నాచారం లోని హాస్టల్ లో ఉంటోంది. బుధవారం సాయంత్రం హాస్టల్ రూం లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేసుకున్న పోలీసులు సంజీమా మృతదేహాన్ని గాంధీకి తరలించారు. సంజిమ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# గ్రంథాలయ అభివృద్ధికి లక్ష విరాళం

- ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్సిల్ కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి లక్ష రూపాయలు ఆర్థిక సాహాయం
- సతీమణి పేరుతో లక్ష్మీ గ్రంథాలయం ప్రారంభించిన లయన్ సముద్రాల ధనంజయ

**జయభేరి, దేవరకొండ :**



గ్రంథాలయాలు ఆలోచన విధానాన్ని, జ్ఞానాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని లయన్ సముద్రాల ధనంజయ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ బాలికల కాలేజీలో తన సతీమని పేరుతో లక్ష్మీ గ్రంథాలయం అభివృద్ధి చేయుటకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం, రాయడం ఎంతో లాభదాయకమని,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు కావలసిన పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, శ్రీ గరుడాద్రి వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఉపాధ్యక్షులు ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ.. సముద్రాల ధనంజయ చెసే సేవ కార్యక్రమాలు అందరికీ ఉపయోగకరంగా ఉన్నాయని, వారి తల్లితండ్రులైన సముద్రాల మారయ్య మణెమ్మ జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కళా వేదిక ఏర్పాటు చేసారని గుర్తు చేశారు. విద్యార్థుల చదువులను ప్రోత్సహించడానికి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అవసరం ఉన్న సహాయం చేస్తానని చెప్పడం నిజంగా గొప్ప నిర్ణయం అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎన్ శ్వేత మాట్లాడుతూ పుస్తకాలను చదవటం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని,రోజు పుస్తకాలు చదవడం వల్ల ఎంతోమంది గొప్ప వారి గురించి తెలుసుకోవడానికి వీలు ఉంటుందని అన్నారు. సమాజంలో మంచి ఎదో చెడు ఎదో తెలుసుకోవాలని,ప్రపంచంలో ఎక్కడ ఏం జరుగుతుందో తెలియాలి అంటే పేపర్లో టీవీలో వార్తలు ఎక్కువగా చూడాలి. ఎంతో మంది కష్టపడి తయారు చేస్తే ఒక పుస్తకం తయారవుతుందని అలాంటి పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా పెట్టుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ సముద్రాల ధనంజయలక్ష్మి, ఇమ్మడి భద్రయ్యచంద్రకళ, అడ్వకేట్ వి.వి రామారావువరలక్ష్మి ఎం కె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామావత్ రవికుమార్, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్వేత, వైస్ ప్రిన్సిపాల్ డి స్వాతి, లయన్ శిఖరం మెట్ల బాలరాజు, సముద్రాల రాకేష్ కళాశాల లెక్చరర్స్ విద్యార్థిని లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు,

# స్వర్గీయ సింగిరెడ్డి మాధవ రెడ్డి వర్ధంతి

**జయభేరి, మేడిపల్లి :**




మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి తండ్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వర్గీయ సింగిరెడ్డి మాధవ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలోని మాధవ రెడ్డి చౌరస్తా వద్ద ఉన్న వారి విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమానికి హాజరై పూలు వేసి నివాళులు అర్పించిన మేడ్చల్ మల్కాజ్గిరి ఇంచార్జి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేయర్ అమర్ సింగ్, డిప్యుటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, లీగల్ సెల్ అధ్యక్షులు వెంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్, మేడిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ డైరెక్టర్ లు ఎర్ర అయిలేష్ యాదవ్ మరియు పవన్ గౌడ్, నాదం గౌడ్, శారద గౌడ్, అజయ్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా నిర్మాణాలు

- విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్న ప్లానింగ్ సెక్రటరీ వంశి
- ప్లానింగ్ సెక్రటరీ వంశిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు

**జయభేరి, విశాఖ ఉమ్మడి జిల్లా:**







అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన లంకెలపాలెం గ్రేటర్ విశాఖ 79 వార్డు లంకెల పాలెం నిర్మాణాలకు వంశీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్లానింగ్ ఇస్తున్నానంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్న ప్లానింగ్ సెక్రటరీ వంశీ ఈయన ఎవరికీ చిక్కడు యదేచ్ఛగా ఎన్నో నిర్మాణాలకు అంతులేకుండా పోయింది. ఈయన ఒక పెద్ద అనకొండ లాంటివాడు జీవీఎంసీ కమిషనర్ కే కట్టుకథ లలితాడు గవర్నమెంట్ ఆఫీసర్ అయినా సరే గవర్నమెంట్ కే వెన్నుపోటు పొడుస్తున్న వంశీ ఎవరైనా రీజన్ అడిగితే వాల్ చేతే తిరిగి తిట్లు తినిపిస్తున్నాడు ఈయన ఒక గవర్నమెంట్ జీతం తీసుకుంటున్నాడా లేక బోకరా పనిచేస్తున్నాడా అర్థం కాలే స్థితిలో మండిపడుతున్నారు. ప్రజా సంఘాలు కొన్ని కొన్ని నిర్మాణాలకు ప్లానింగ్ అప్రూవల్ లేకుండా వంశి తన సొంత నిర్ణయాలతో ఫేక్ ప్లానింగ్ అప్రూవల్ ఇచ్చినట్టు చూపించమని నిర్మాణ స్థానికులకు చెప్పుకొస్తున్న వంశీ. సచివాలయ వ్యవస్థలోని ఈయన ఒక మెన్ సూత్రధారి టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా ఇవ్వకుండానే నిర్మాణాలు చేపడుతున్న వంశీ ఇక్కడంతా జీవీఎంసీ కమిషనర్ తెలియకుండానే అవినీతిమయమై పోయింది. సచివాలయ వ్యవస్థ ఎందుకు అంటున్నారు. కనీసం బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కనీసం పట్టించుకోను కూడా వల్లే ఇంతలా బరితెగిస్తున్న వంశీ. వెంటనే అధికారులే వంశి పై పూర్తి విచారణ చేసి విధుల నుంచి తొలగించాలని జివిఎంస్ కమిషనర్ని ప్రజాసంఘ నేతలు కోరుతున్నారు

## ఖమ్మం.. వరద సాయం ఎక్కడ... ఎంత..?

**జయభేరి, ఖమ్మం, సెప్టెంబర్ 19:**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి తెలుగు రాష్ట్రాలను వరదలు, వానలు ముంచెత్తాయి. ఏపీలోని విజయవాడను, తెలంగాణలోని ఖమ్మం జిల్లాలు వరదలో చిక్కుకున్నాయి. దాంతో ప్రజలు పెద్ద ఎత్తున నష్టపోయారు. ఆస్తులు కోల్పోయారు. పంటలు నష్టపోయారు. ప్రాణాలూ కోల్పోయారు. వర్షాలు, వరదలు తగ్గి పది రోజులు కావస్తున్నా ఇంకా ఆ చేదు జ్ఞాపకాల నుంచి వారు బయటపడడం లేదు. బురదతో నిండిన ఇళ్లను చూసి కన్నీళ్లు పెట్టుకున్నారు. విజయవాడలో జరిగిన నష్టంతో అక్కడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద ప్రభావం తగ్గే వరకూ అక్కడే కలెక్టరేట్ లో ఉండి పర్యవేక్షించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా చూడడంతో నిన్న వరద బాధితుల కోసం ఆర్థిక సహాయం ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.25వేల చొప్పున అందించాలని నిర్ణయించారు. అలాగే.. తక్కువ నష్టం జరిగిన వారికి తక్కువ పరిహారాన్ని ప్రకటించారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ చంద్రబాబు ఆ స్థాయి నిర్ణయం తీసుకున్నారు. ఇటు.. వరదల కారణంగా జరిగిన నష్టాన్ని చూసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఇతర మంత్రులు ఖమ్మం బాట పట్టారు. ఇక ఇదే జిల్లా నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు ఉన్నప్పటికీ వారు చివరి వరకు ఉండి భరోసా కల్పించలేకపోయారనే అపవాదు ఉంది. మరోవైపు.. వరద నష్టాన్ని చూసేందుకు ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం సైతం పర్యటించింది. అక్కడి నష్టాన్ని అంచనా వేసింది. అంతకుముందు కేంద్ర మంత్రులు కూడా ఏరియల్ సర్వే చేశారు. ఇప్పటికే సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో జరిగిన నష్టంపై అటు కేంద్ర బృందాలు, ఇటు రాష్ట్ర బృందాలు సర్వేలు చేశాయి. అయితే.. కేంద్ర బృందాలతో భేటీ సందర్భంగా భారీగా నష్టపోయామని, సాయం చేయాలని సీఎం రేవంత్ కోరారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఖమ్మం బాధితులకు మాత్రం సీఎం రేవంత్ రెడ్డి ఇంతవరకు పరిహారం ప్రకటించలేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. వీలైనంత త్వరగా పరిహారం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.





# ఆర్నెల్లు దూరమయ్యా



'నేను చాలా స్ట్రాంగ్. పొగిడితే సంతోషిస్తా. విమర్శిస్తే వాటిని రాసుకొని సరిచేసుకుంటా. అంతేకానీ డీలా పడిపోయే కేరక్టర్ కాదు నాది.' అంటున్నది ముంబై భామ సయీ మంజ్రేకర్. సల్మాన్ 'దబాంగ్ 3'తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ అందాలభామ తొలి సినిమాకే విమర్శలు ఎదుర్కొన్నది. ఆమెపై విమర్శలు రావడానికి కారణం.. తనకంటే 37ఏండ్లు పెద్దవాడైన సల్మాన్ సరసన నటించడమే. ఈ విషయంపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది సయీ మంజ్రేకర్. 'సూపర్‌స్టార్ సల్మాన్‌తో తొలి సినిమా చేసే అవకాశం రావడం సామాన్యమైన విషయం కాదు. అందుకే.. ఆలోచించకుండా అంగీకరించా. అసలు ఆ టైమ్‌కి సినిమా అంటేనే నాకు తెలీదు. దానికితోడు పీఆర్ టీమ్ లేదు. నన్ను సిల్వర్‌స్క్రీన్‌పై చూసుకోవాలనే ఆ దుర్దా మాత్రం ఓ రేంజ్‌లో ఉండేది. 'దబాంగ్ 3'తో నా కోరిక తీరింది. అయితే.. దానికి తోడు విమర్శలు కూడా వచ్చాయి. 37ఏండ్ల పెద్ద నటుడితో నటించావంటూ ట్రోల్ చేశారు. ఆ ట్రోలింగ్ ప్రభావం నాపై ఉండకూడదని ఆరునెలలు సోషల్‌మీడియాకు దూరంగా ఉన్నా. ప్రారంభంలో ఇలాంటి ఒడిదుడుకులు ఎవరికైనా సహజం' అంటూ చెప్పుకొచ్చింది సయీ మంజ్రేకర్.

# లారెన్స్‌తో జోడీగా..

అగ్ర కథానాయిక పూజాహెగ్డే గత కొంతకాలంగా సరైన విజయాలు లేక రేసులో పూర్తిగా వెనకబడిపోయింది. అయినా
ఏ మాత్రం నిరుత్సాహపడకుండా ప్రయత్నాలు చేస్తున్నది. తాజా సమచారం ప్రకారం హీరో, దర్శకుడు లారెన్స్ సరసన ఓ
చిత్రంలో ఈ అందాలభామ నటించబోతున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే... రాఘవ లారెన్స్ హీరోగా రమేశ్‌వర్మ దర్శ
కత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు కీర్తి సురేష్,
పూజాహెగ్డే, రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో పూజాహెగ్డే కథానాయికగా
ఖరారయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిసింది. ఇప్పటికే ఈ విషయంలో చిత్రబృందం ఆమెను సంప్రదించిందని, కథ నచ్చ
డంతో పూజాహెగ్డే సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. అయితే ఈ విషయంలో చిత్ర బృందం నుంచి అధికారిక
ప్రకటన రావాల్సి ఉంది. నవంబర్‌లో ఈ చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం పూజాహెగ్డే
తమిళంలో సూర్య 44వ చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది. తాజా అవకాశాలతో ఇండస్ట్రీలో తాను తిరిగి పూర్వవైభవాన్ని
సాధిస్తాననే నమ్మకంతో ఉంది పూజాహెగ్డే.






# 'దసరా'కు వందరెట్లు..

నాని నటించిన 'దసరా' చిత్రం తెలంగాణ నేపథ్య కథాంశంతో స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించింది. బాక్సాఫీస్ వద్ద వందకోట్ల వసూళ్లతో నాని కెరీర్‌లో ఆ మైలురాయిని అందుకున్న తొలి సినిమాగా నిలిచింది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తొలి చిత్రంతోనే అందరి దృష్టిని ఆకర్షించాడు. వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా గురించి దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో ఓ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ఈ సినిమా 'దసరా'కు మించి వందరెట్లు ఉండబోతున్నదని పేర్కొన్నాడు. "దసరా' మ్యాడ్‌సెన్ నా జీవితంలోకి తిరిగొచ్చింది. అద్భుతమైన మాస్ యాక్షన్‌కు సిద్ధంగా ఉండండి' అంటూ నాని కూడా ట్వీట్ చేశారు. వీరిద్దరి సోషల్‌మీడియా స్టేట్‌మెంట్స్‌తో ఈ సినిమా మరోస్థాయిలో ఉంటుందని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో మొదలుకానుందని సమాచారం.

# ధనుష్ ఇడ్లీ దుకాణం

ఈ జనరేషన్ హీరోల్లో బహుముఖ ప్రజ్ఞాశాలి అంటే ధనుష్ పేరే వినిపిస్తుంది. ఆయన మంచి నటుడు, దర్శకుడు, కథకుడు, గాయకుడు కూడా. తన రీసెంట్ హిట్ 'రాయన్' తర్వాత మరోసారి ధనుష్ మెగాఫోన్ పట్టనున్నారు. సినిమా పేరు 'ఇడ్లీ కడై'. ఆకాష్ భాస్కరన్ నిర్మాత. దర్శకుడిగా ధనుష్‌కి ఇది నాల్గవ చిత్రం కావడం విశేషం. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ని గురువారం మేకర్స్ విడుదల చేశారు. ఇడ్లీ బండి దగ్గర పిల్లలు నిల్చునివుండగా, టైటిల్‌ను పరిచయం చేస్తూ ఈ పోస్టర్ ఉన్నది. తమ ప్రొడక్షన్ హౌస్ డాన్ పిక్చర్స్‌కు ఈ సినిమా మైలురాయిగా నిలుస్తుందని, ధనుష్‌తో కలిసి తొలి ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా ఉందని నిర్మాత తెలిపారు. 'తిరుచిత్రాంబలం' తర్వాత నిత్యామీనన్ మరోసారి ధనుష్‌తో జతకట్టనున్న ఈ సినిమాకు కెమెరా: కిరణ్ కౌశిక్, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com